# ఆంధ్రప్రదేశ్ ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా శాఖ

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ,ఉపాధ్యుయులకు ప్రభుత్వం వివిద అడ్వాన్సులు మరియు అప్పులు మంజూరు చేస్తు ంది వాటిలో గ్రుహ నిర్మాణ,స్థలం కొనుగోలు అడ్వాన్స్,మోటర్ కార్ అడ్వాన్స్,వివాహ,కంప్యుటర్ మొదలగునవి కలవు.వాటిని వాటి మంజూరి విధివిధానాలను పరిశీలిద్దా ము

www.utfrr.com వారిచే తెలుగులో మీ కోసం అందించబడుతుంది.

Reference GOs:

- GO.175-All types of Advances as per Revised Pay Scales 2010
- GO.174-House Building Advance as per RPS 2010

***గ్రుహ నిర్మాణ అడ్వాన్స్:*** ఈ అడ్వాన్స్ ఇంటిస్థలం/గ్రుహ నిర్మాణం/గ్రుహం కొనుగోలు/ఇంటి స్థలం కొని ఇల్లు నిర్మించుకోవడానికి/గ్రుహ మరమ్మత్తు లు నిమిత్తము మంజూరు చయ్యబడును

***అర్హత:*** 8సం.ల సర్వీసు కలిగిన రెగులర్ ఉద్యోగులు అర్హులు.భార్య భర్తలు ఇరువురు ఉద్యోగులు ఐతే ఒకరు మాత్రమే అర్హులు.గతంలో ఇంటిస్థలం కొనుగోలు/గ్రుహ నిర్మాణం నకు ఋణం పొందని వారు,ఉద్యోగి పేరు మీద /భార్య/మైనరు పిల్లల పేరు మీద ఇల్లు లేని వారు అర్హులు

***అడ్వాన్సు గా మంజూరు అయ్యే మొత్తం:***

గ్రుహ నిర్మాణం/గ్రుహ కొనుగోలు నిమిత్తం మూల వేతనానికి 72 రెట్లు లేదా 2010 స్కేళ్ల ప్రకారం,

- మూల వేతనం రూ.13660/- ల వరకు గరిష్టంగా 5 లక్షలు
- మూల వేతనం రూ.21820/- ల వరకు గరిష్టంగా 7 లక్షలు,
- ఆ పై మూలవేతనం గరిష్టంగా 10 లక్షలు మంజూరు చేయబడుతుంది
- అసలు 240,వడ్డీ 60 నెలసరి వాయిదాలలో చెల్లించాలి,

***వడ్డీ రేటు:*** RPS 2010 నందు వడ్డీ రేటు ను సంవత్సానికి నాల్గవ తరగతికి 5%,ఇతరులకు 5.5% గా నిర్ణయించారు.

***అడ్వాన్సు పంపిణి:***

స్థలం కొనుగోలు కొరకు మంజూరు అయ్యే అడ్వాన్సు లో 25% స్థలం కొనుగోలు అగ్రిమెంట్ పూర్తి తరువాత చెల్లిస్తా రుమిగిలిన మొత్తం స్థలం రిజిస్టర్ సమయమ్ లో స్థలం అమ్మకందారునుకి చెక్కు ద్వారా చెల్లిస్తా రు స్థలం తో సహ గ్రుహ నిర్మాణం కోసం కూడ అడ్వాన్స్ మంజూరు అయ్యే సందర్భం లో పైన తెలిపిన విధంగా మంజూరు ఐన 25% అడ్వాన్సు డ్రా చేసిన రెండు నెలలలోపు స్థలం కొన్న ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి.స్థలం ప్రభుత్వానికి తనకా చేసిన అనంతరం అడ్వాన్స్ లో 50% చెలిస్తా రుమిగిలిన 25% అడ్వాన్స్ కప్పు వరకు నిర్మాణం జరిగిన అనంతరం చెలిఇస్తా రు

స్థలం కాకుండా కేవలం గృహ నిర్మాణం కోసం మాత్రమే అయితే స్థలం ప్రభుత్వం పేర తనఖా చేసిన అనంతరం అడ్వాన్స్ లో 1/3 వంతు ,గోడలు నిర్మాణం పూర్తి అయిన తెరువాత రెండవ విడత గా 1/3 వంతు,నిర్మాణం కప్పు వరకు చేరితే మిగిలిన 1/3 వంతు చెల్లిస్తా రు మరమ్మత్తు లు అదనపు నిర్మాణాలసంధర్బంలో ప్లా న్ అంచనా విలువ ప్రభుత్వం పేరన మర్టిగేజ్ పూర్తైన వెంటనే ఏక మొత్తంగా అడ్వాన్స్ చెల్లిస్తా రు

***మంజూరు అధికారం :***

ఈ అడ్వాన్స్ మంజూరు అధికారం కార్యలయం అధికారికి జీ.వో.నం.131 ఆర్థిక,తేది 19.08.1997 ద్వారా దాఖలు పరచబడినది.దరఖాస్తు అందిన వెంటనే కార్యాలయాదిపతికి తెలిపి బడ్జె ట్ విడుదల ఐన తదుపరి చెల్లిస్తా రుఉపాధ్యయుల విషయంలో డి.ఇ.వో మంజూరు అధికారి గా ఉంటారు



www.utfrr.com

## దరఖాస్తు చేసే విధానం

- ఈ అడ్వాన్స్ పొంది గృహ నిర్మాణం/కొనుగోలు చేసిన వారు ప్రభుత్వ వసతి నివాసాలకు అర్హులు కారు.
- గృహాన్ని కొనుగోలు చేసిన సందర్భంలో అడ్వాన్స్ అమ్మకందారునికి చెక్కు/డ్రాఫ్ట్ ద్వారా చెల్లించబడుతుంది
- రిజిస్ట్రేషన్ తదితర రుసుములకు అడ్వాన్స్ నుండి చెల్లించవచ్చును
- సర్వీసు మొత్తం మీద ఒక పర్యాయం మాత్రమే అడ్వన్స్ చెల్లించబడుతుంది.ఐతే మరమ్మత్తు లు/అదనపు నిర్మాణాలకు మొదట మంజూరు ఐన మొత్తం పూర్తిగ చెల్లించిన తరువాత రెండవ పర్యాయం మంజూరు చేస్తారు.
- హుడా/హౌసింగ్ బోర్డు చే గృహ మంజూరు కాబడిన వారికి ఈ అడ్వాన్స్ మంజూరు చెయ్యబడదు.అయితే మరమ్మత్తు ల నిమిత్తము ఋణం మంజూరు చేయబడుతుంది
- దరఖాస్తు దారునితో సమాన వేతనం గల ఉద్యోగి హామిదారునిగా ఉండాలి
- అడ్వాన్స్ తొలుత వివరాలు సివా పుస్తకం లో నమోదు చేయాలి.
- నిబంధనలకు విరుద్దంగా అడ్వాన్స్ ఖర్చు చేసినా,దుర్వినియోగం చేసినా అపరాద వడ్డీ నే కాకుండా సిసిఎ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయి.

# వివాహ అడ్వాన్సు

వివాహ అడ్వాన్సును మొదటగా జి.వో.90 తేది.26.03.19.70 ద్వారా ప్రవేశ పెట్టడం జరిగింది.2010 వేతన స్కేల్ లలో జి. 175 తేది 15.05.2010 ద్వారా పెంపుదల చేయటం జరిగింది.

## మంజూరు చేసే మొత్తం:

- పురుష ఉద్యోగుల వివాహం లేదా పురుష లేద మహిళా ఉద్యోగి కుమారుల వివాహంనకు 4వ తరగతి ఉద్యోగులకైతే రూ.30,000/-లు మిగిలిన వారికి రూ.50,00/- లేదా 15 నెలల మూల వేతనంలో ఏది తక్కువ ఐతే అది అడ్వాన్స్ గా మంజూరు చయ్యబడుతుంది.
- మహిళా ఉద్యోగి వివాహంనకు లేదా పురుష/మహిళా ఉద్యోగి కుమార్తె వివాహంనకు ,4వ తరగతి ఉద్యోగులైతే రూ.50,000/-లు మిగిలిన వారికి రూ.75,000/-లు లేదా 15 నెలల మూల వేతనం ఏది తక్కువ ఐతే అది అడ్వాన్స్ గా మంజూరు చేయబడుతుంది.
- అసలు 70 వడ్డీ 10 నెలసరి వయిదా లలో చెల్లించవలసి ఉంటుంది.వడ్డీ గా నాలుగవ తరగతి ఉద్యోగులు ఐతే సంవత్సానికి5% మిగిలిన వారికి 5.5% వసూలు చేయబడును.

## అర్హతలు :

అందరు శాశ్వత ఉద్యోగులు అర్హులు.శాశ్వత వ్రాత్ పరీక్ష ద్వారా నియమించబడిన నాన్ పర్మినెంట్ ఉద్యోగులు,జీత నష్టపు సెలవు మినహా మిగిలిన సెలవులలో ఉన్న ఉద్యోగులు అర్హులు.ఉద్యోగి భార్య/భర్త/ఉద్యోగి తల్లి//తండ్రి ఉద్యోగులు ఐతే ఒకరు మాత్రమే అడ్వాన్స్ కు అర్హులు.దత్తత తీసుకున్న కుమారుడు/కుమార్తే వివాహమునకు కొన్ని షరతులకు లోబడి అడ్వాన్స్ పొందవచ్చు.సస్పెన్షన్ లో ఉన్న ఉద్యోగి గతములో మంజూరు ఐన అడ్వాన్స్ బకాయి ఉన్న వారు మొత్తం జీతంలో ఈ అడ్వాన్స్ వాయిదతో కూడ కలిపి 75 శాతం మినహాయింపు దాటిన వారు అర్హులు కారు.

# మిగిలిన అడ్వాన్సు వివరాలు క్రింది పట్టికలో గలవు

| లోన్ రకము | 2010 PRC ప్రకారం అనుమతించబడే వేతనం స్కేల్ | గరిష్ట పరిమితి | అర్హత/ఇవ్వబడే మొత్తం | చెల్లించవలసిన వాయిదాలు నెలలలో అసలు - వడ్డీ | వడ్డీ రేటు సంవత్సానికి |
|---|---|---|---|---|---|
| మోటర్ కార్ అడ్వాన్స్ | 27,700/- మరియు ఆ పై బేసిక్ పే గల ఉద్యోగులు | 4,50,000 | 15 నెలల బేసిక్ పే లేదా వాస్తవ ఖరీదు లో ఏది తక్కువ ఐతే అది | 135 65 | నాల్గవ తరగతి ఉద్యోగులైతే 5% మరియు ఇతరులైతే 5.5% |
| మోటర్ సైకిల్/ స్కూటర్ అడ్వాన్స్ | 11,530/- మరియు ఆ పై బేసిక్ పే గల ఉద్యోగులు | 60,000 | 7 నెలల బేసిక్ పే లేదా వాస్తవ ఖరీదు లో ఏది తక్కువ ఐతే అది | 80 16 | |
| | 11,530/- మరియు ఆ పై బేసిక్ పే గల ఉద్యోగులు మరియు 2సం పూర్తి చేసిన అందరు డ్రైవర్లు వేతనముతో సంబంధం లేకుండా | 25,000 | 7 నెలల బేసిక్ పే లేదా వాస్తవ ఖరీదు లో ఏది తక్కువ ఐతే అది | 60 16 | |
| సైకిల్ అడ్వాన్స్ | ఇంతకు ముందు మోటర్/కార్/మోటర్ సైకిల్/స్కూటర్ అడ్వాన్స్ తీసుకున్న వారు తప్ప అందరు అర్హులే | 5000 | లేదా వాస్తవ ఖరీదు లో ఏది తక్కువ ఐతే అది | 26 4 | |
| కంప్యూటర్ అడ్వాన్స్ | 22430/- మరియు ఆ పై మూల వేతనం గల వారు అర్హులు(జి.వో.97 తేది 21.5.2011) | 50,000 | లేదా వాస్తవ ఖరీదు లో ఏది తక్కువ ఐతే అది | 135 65 | |
| పండుగ అడ్వాన్స్ | నాల్గవ తరగతి ఉద్యోగులు మరియు 13360- లేదా అంతకన్నా తక్కువ వేతన స్కేలు కలిగిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులు అర్హులు | 2000 3000 | --- | 10 సమాన వాయిదాలలో రికవరి చేస్తారు | వడ్డీ లేదు |
| | రెండు సంవత్సరాల సర్వీసు గల నాన్ గెజిటెడ్ ఉద్యోగులు అందరు అర్హులే | 5000 | -- | 10 సమాన వాయిదాలలో రికవరి చేస్తారు | వడ్డీ లేదు |

www.utfrr.com

# ఇతర ముఖ్యాంశాలు

- ఈ అడ్వాన్సులన్ని(పండుగ,ఆడపిల్లల వివాహ అడ్వాన్స్ మినహా)బడ్జెట్ కేటయింపులకు లోబడి ఉంటాయి
- నిర్ణయించిన మేరకు నిర్ణయించిన సమయంలో వినియోగించకపోతే అపరాద రుసుము విధించబడును.
- వివాహ అడ్వాన్స్ కొరకు వివాహమునకు 2నెలల ముందే దరకాస్తు చేసి ఉంటే తరువాత కూడ డ్రా చేయ వచ్చు.
- వివాహమునకు ఆరు నెలలు లేదా అంతకు సమయం తక్కువ నుండి మాత్రమే దరకాస్తు లు అంగీకరిస్తా రుదరకాస్తు ను ఫారం-1లోను,అగ్రిమెంటును ఫారం-2 లో సమర్పించాలి.
- ఉద్యోగి జీతంలో తక్కువ కాని జీతం పొందుతున్న ,అడ్వాన్స్ పూర్తిగ జరిగే వరకు పదవి విరమణ చేయని మరొక ఉద్యోగితో కలిసి వ్యక్తిగత సెక్యురిటి ఫారం-3 లో సమర్పించిన అనంతరం అడ్వాన్స్ చెల్లించబడుతుంది.డ్రా చేసిన తేది నుండి మూడు నెలల లోపు వినియోగించి వినియోగ ధృవపత్రం ఫారం-4 లో సమర్పించాలి.
- వివాహం ఐన మరుసటి నెల లేదా అడ్వాన్స్ డ్రా చేసిన మూడవ నెల ఏది ముందైతే ఆ నెల నుండి రికవరి ప్రారంభమవుతుంది.ముందు అసలు ,తరువాత వడ్డీ రికవరి చేస్తా రు
- అన్ని అడ్వాన్సులకు సాదాణంగా జిల్లా ,ప్రాంతీయ కార్యాలయాదిపతులు మంజూరు అధికారులుగా ఉంటారు.ఉపాధ్యాయులకు సంబందిత జిల్ల విద్యాధికారి మంజూరు అధికారిగా ఉంటారు.ఐతే కారు అడ్వాన్స్ కు డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మంజూరు అధికారిగా ఉంటారు.
- పండుగ అడ్వాన్స్ లకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని పండుగలకు మతంతో సంబందం లేకుండా అడ్వాన్స్ పొందవచ్చు.ఐతే జాతీయ పర్వదినాలకు మాత్రం వర్తించదు.
- పండుగ అడ్వాన్స్ లు ఉపాధ్యాయులకు ఎమ్.ఇ.వో/ప్రధానోపాధ్యాయులు మంజూరు అధికారిగ ఉంటారు.
- పండుగ అడ్వాన్స్ లు నాలుగవ తరగతి ఉద్యోగులకు రూ.2000/-,మిగిలిన వారికి రూ.3000/- మంజూరు చేయబడును.
- ఉద్యోగి మరణించిన సంధర్భంలో పండుగ/వివాహ/విధ్య అడ్వాన్స్ తాలుకు రికవరి లు రద్దు చేయబెడుతాయి

www.utfrr.com